ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72130

Largest Circulated Telugu Daily Published From The Capital

No. H.SD-6 సదయం

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నంపుటి : 14 సంచిక 288 • సికిందరాబాద్ 25—7—1974 గురువారం 4 పేజీలు : 18 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాలెండర్ 240 సెం. మీ. వరకు సెం. మీ	19	4.40
కరంటాక్షు 260 సెం. మీ.	12 నెలలకు	8.80
కంపెనీ డైరెక్టరీ, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
క్యాలెండర్, క్యాలెండర్		38.00
కరంటాక్షు 120 క్యాలెండర్స్	12 నెలలకు	27.60

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఫ్రాంకింగ్ ఫీజులు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
డిస్ట్రిక్టు	[illegible]	8-00	6-40
ప్రమాణ నెలకు	16-20	18-00	19-80
ఆరునెలలకు	82-40	88-00	89-60
ఒక సంవత్సరానికి	84-80	72-00	[illegible]

సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి", గన్‌ఫౌండ్రీ, సికిందరాబాద్.

అత్యవసర ఔషధాలధరల తగ్గింపు

హెచ్చింపునకు అనుమతి

రాజ్యసభలో పెట్రోలియమ్ రసాయనాల శాఖ సహాయమంత్రి షానవాజ్‌ఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24 (పి టి ఐ)

ప్రాణ రక్షణకు అవసరమైన ఔషధాల ధర పెంచడం "అనివార్యమయినదని, పెట్రోలియమ్, రసాయనాల శాఖ సహాయ మంత్రి షానవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ముందుగా ఆయా రసాయనాలకు పెట్టుకున్న ధరలకన్నా పైగా ధరలు వసూలు చేస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించినట్లు ఆయన తెలిపారు.

ఔషధాల ధరల పెంపుదల ప్రతిపాదనను ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అన్నారు.

అత్యవసర ఔషధాల ధరలు పెంచాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని ప్రభుత్వ రంగానికి చెందిన ఔషధ తయారీ సంస్థల అధ్యక్షులు తెలిపారు. ఈ ఔషధాల ధరలు పెంచడం వల్ల ప్రజలపై భారం పడుతుందని ఆయన అన్నారు.

ఔషధాల నాణ్యతను మెరుగు పరచడం కోసం ఫార్మకోపియా ప్రమాణాలను పాటించడం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఔషధాల నాణ్యతను పరీక్షించడానికి ఇప్పటికే ఒక ప్రయోగశాల ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

ఔషధాల ధరల పెంపుదల ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి సమాధానమిచ్చారు.

ఔషధాల నాణ్యతను మెరుగు పరచడం కోసం ఫార్మకోపియా ప్రమాణాలను పాటించడం తప్పనిసరి అని ఆయన అన్నారు.

ఔషధాల ధరల పెంపుదల ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి సమాధానమిచ్చారు.

విధానసభనుండి శ్రీనివాసులు రెడ్డి వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 24 (పి టి ఐ)

సమాజాభివృద్ధికి పద్దులపై చర్చను పొరపాటుపడిందని నిరసనతో అంతరాయం ముందు ప్రతిపక్ష పార్టీ నాయకుడు అంగీకారానికి రాకపోయినప్పటికీ సి.పి.ఐ శాసనసభ్యుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి సభనుండి వాకౌట్ చేసారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పద్దులపై చర్చను ప్రతిపాదించిన అనంతరం శ్రీ రంగారెడ్డి సి.పి.ఐ సభ్యుడు శ్రీ బి రామకర్మను చర్చ ప్రారంభించమన్నారు.

ప్రతిపక్షపార్టీల నాయకుడు అడిగిన చర్చలో ఎస్.డి.పి నాయకుడు చర్చ ప్రారంభించాలని అంగీకరించారని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

విధానసభలో సూర్యుడు వచ్చినదని సి.పి.ఐ తన చర్చ ప్రారంభిస్తుందని శ్రీ ఎం. నాగిరెడ్డి అన్నారు. దానికి శ్రీ శ్రీనివాసులు రెడ్డి అభ్యంతరం తెలిపారు. సి.పి.ఐ నాయకులు శ్రీ వి కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. శ్రీ శ్రీనివాసులు రెడ్డి చర్చ ప్రారంభించడానికి తాను ఒప్పుకుంటున్నానని అన్నారు. అప్పటికే శ్రీ శ్రీనివాసులు రెడ్డి సభనుండి వెళ్ళిపోయారు.

స్పీకర్ శ్రీ రంగారెడ్డి శ్రీ వి. గోపయ్యను చర్చ ప్రారంభించమన్నారు.

నీటితీరువ హెచ్చింపుపై రాష్ట్రకౌన్సిల్‌లో నేడు హక్కుల తీర్మానం

హైదరాబాద్, జూలై 24 (పి టి ఐ)

సమాజంలో ఉన్న అసమానతలను సరిదిద్దడానికి నీటితీరువ పన్ను పెంచడం తప్పనిసరి అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వి రంగారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పద్దులపై నేడు కౌన్సిల్ సమావేశంలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

నీటితీరువ పన్ను పెంచడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తూములను నిర్మించడం, చెరువుల మరమ్మతులకు వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

సభ్యులు తమ ప్రసంగాలలో ఆరోపించినట్లు పశుసంవర్ధక శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని ఆయన అన్నారు. పశువుల పెంపకం, పాడి పరిశ్రమ అభివృద్ధి, పశువుల ఆరోగ్యం, పశుగ్రాసం పెంపకం, పశువుల మేత సరఫరా, పశువుల బీమా పథకం, పశువుల సంతల నిర్వహణ, పశువుల వధ నిషేధం, పశువుల రవాణా, పశువుల వ్యాధుల నివారణ, పశువుల పరిశోధన, పశువుల

పంచాంగం

గురువారం, జూలై 25

స్వస్తిశ్రీ క్రోధనామ సంవత్సర దక్షిణాయణ వర్షఋతు సప్తమి రాత్రి గం. 8.51 నిముల వరకు తదుపరి అష్టమి చిత్త రాత్రి (తెల్లవారు జామున) గం. 4.34 నిముల వరకు తర్వాత స్వాతి వర్జ్యం మధ్యాహ్నం గం. 12-48 నిముల నుండి గం 2.18 నిముల వరకు

దినమంతయూ పర్వ సాధారణముగా శుభము.

ఉదయము కీడారంగసంబంధ విషయములకూ, గృహవాసతియందు మార్పులకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్టాకులు, షేర్ ధర హెచ్చును నూనెలు నూనెగింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, జూలై 25

భుట్టోగారి ప్రలాపాలు

సోమవారంనాడు రాజ్యసభలో పాక్ నియంత భుట్టో మహాశయుడి అసత్య ప్రచారపు రాజకీయబాకా ప్రస్తావనకువచ్చింది:- ఆ సందర్భంలో రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌గారు ఓ మాట అన్నారు:-భుట్టోగారుస్వదేశంలో అనేకానేక బాధలతో కుస్తీ పడుతున్నారనీ, అంతగా మన శ్యాంతి చెడిన రాజకీయ నాయకుడు మరొకడు లేడనీవర్ణిస్తూ, అంచేత భుట్టోగారి కేకలకు తాను అంతగా ప్రాముఖ్యం ఇవ్వడం లేదన్నారు:- భుట్టో చేస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని పట్టించుకో నక్కర లేదనడం జగజీవన్‌రామ్‌గారి గాంభీర్యాన్ని సూచిస్తుందేమోగాని, దుష్ప్రచారాన్ని ఉపేక్షించడం కుదరదు:-ఇండియా, పాకిస్తాన్ బాంగ్లాదేశ్ రాజ్యాలు మారణాయుధాలమీద అనవసరంగా ధనాన్ని వృధాచేయకండా ఆ దేశాల ప్రజల దారిద్ర్యాన్ని రూపుమాపడంకోసం ప్రయత్నించడం సమంజసమనేది ఇండియా లక్ష్యం అన్నాడు జగజీవన్‌రామ్:- పొరుగు దేశాలతో సత్సంబంధాల కోసమే ఇండియా సర్వదా కృషిచేస్తున్నది:- ఐతే భారతదేశం ప్రదర్శిస్తున్న నిగ్రహాన్ని బలహీనతగా పాకిస్తాన్ భావిస్తే, అది దానిపొరపాటు అన్నారు:- "మనం అప్రమత్తంగా ఉన్నాము:- వేయి కళ్ళతో పరిస్థితిని కనిపెడుతున్నాము:- పవిత్రమైన మన సరిహద్దుల మీద దాడి జరిగితే ఎంతమాత్రమూ సహించబోము:- దుండగులకు తగిన గుణపాఠం నేర్పితీరుతాము:-" అని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు.

ఆ మరునాడు ఒక కథనం వెలువడింది:- లండన్‌లోని ఒకానొక వార్తా పత్రిక ప్రతినిధికి రావల్పిండిలో శ్రీ భుట్టో ఇచ్చిన ఇంటర్వ్యూ సారాంశాన్ని వార్తా సంస్థలు లోకానికి అందించాయి:- భుట్టోగారు యథాప్రకారం తన సహజ ధోరణిలో ప్రసంగించి ఇండియా మీద అభాండాలువేసారు:- ఆ మధ్య మనదేశం జరిపిన అణుపాటవ పరీక్ష గురించి ప్రస్తావించారు:- సంపన్న రాజ్యాలు జరిపే అలాంటి పరీక్షలకు, ఇండియా జరిపిన దానికీ మౌలికమైన వ్యత్యాసం ఉందన్నారు:- సంపన్న రాజ్యాలలో అణుపాటవ పరీక్షలు అక్కడి సాంకేతిక ప్రగతికి వాళ్ళవైజ్ఞానిక పురోగమనాన్నీ సూచిస్తాయి:- అక్కడి ప్రభుత్వాలు తమ ప్రజల్ని ఆకలితో మాడ్చి అణుపరీక్షలకోసం దుబారా ఖర్చులు చెస్తున్నారు:- అని ఎత్తిపొడిచారు శ్రీ భుట్టో:- అందులో ధ్వని సులభంగా అర్థమవుతుంది:- భారతదేశంలో పేదరికం ఉన్న సంగతి ఆయన గుర్తుచేయనక్కరలేదు:- తన దేశం సంగతి ఒకసారి ఆలోచించుకొంటే బాగుంటుంది:- పేదరికం విషయంలో మన కంటె అధ్వాన్న పరిస్థితులలో పాకిస్తాన్ ఉంది:- ఆర్థిక రంగ ప్రాముఖ్యం గురించి అంతగా నొక్కి చెప్పిన భుట్టో, మన దేశంలో పేదరికం గురించి అంతగా బెంగపెట్టుకొంటున్న భుట్టో తాను సంకల్పిస్తున్న దేమిటి? అణుశక్తి అభివృద్ధి చేసుకోవాలని పాకిస్తాన్‌కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నది:- పూర్వాపరాలను పరిశీలిస్తున్నది "అణుపాటవ పరీక్షలు జరిపే ప్రతిభా, సాధన సంపత్తీ మాకు లేవని ఎవరూ భావించరాదు:- లోగడ అయూబ్ ఖాన్ ప్రభుత్వం రోజుల్లో ఈ సమస్యను పరిశీలించాము:- పాకిస్తాన్ కూడా విధిగా అణుశక్తి పాటవాన్ని పెంపొందించుకోవాలని అనాడే నేను గట్టిగా వాదించాను:-" అని భుట్టోగారు గర్వంగా సెలవిచ్చారు:-విషయం తెలిపోయింది:- తన దేశం దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నప్పటికీ అణుశక్తి అభివృద్ధిమీద భారీపెట్టుబడి పెట్టాలని తానుకూడా నిశ్చయించాక పొరుగుదేశాన్ని విమర్శించడం హాస్యాస్పదం:- అణు విజ్ఞానంలో పాకిస్తాన్ కంటె భారత దేశం చాలా ముందడుగు వేసిందని ఆయనే అంగీకరించారు:- అణుశక్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని కొన్ని షరతుల మీద పాకిస్తాన్‌తో పంచుకోవడానికి సిద్ధంగాఉన్నట్టు ప్రధాని శ్రీమతి గాంధీదేసిన ప్రకటిని మాత్రం ఆయన తీసుకురాలేదు. ఈ విషయంలో భుట్టోగారు ఎంతగట్టిగా బాకావూదినా సభ్య ప్రపంచం నవ్వితీరుతుందిగాని ఆయన హెచ్చరికలను భాతరు చేయదు.

అనవలసిన మాటలన్నీ అనేసాక భుట్టోగారు తనకుకూడా సామరస్యభావం ఉందని నచ్చజెప్పడానికి ప్రయత్నించాడు:- ఉభయదేశాలమధ్య వివాదాలను చర్చలద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నాడట:-ఐతేభారత దేశం తన చిత్తశుద్ధినిముందుగా నిరూపించాలట:- "ఇండియా చిత్తశుద్ధిని ఒక పట్టాన విశ్వసించడం ఎవరికైనా అసాధ్యం" అని ముక్తాయింపువేసారు:- ఆయన అసలు స్వరూపం దీనితో తేలిపోయింది - తనచిత్తశుద్ధిని నిరూపించడానికి భుట్టోగారు చేస్తున్నదేమిటి? నెల రోజులనుండి తన సైన్యాలను మన సరిహద్దుల దగ్గర మోహరింపజెస్తున్నారు:- సియాల్‌కోట చాంబ్ ప్రాంతాలలో పాక్ మిలిటరీ దళాలు టాంకులను పేర్చి. కందకాలు త్రవ్వుతున్నట్టు నికరంగా తెలుస్తున్నది:- మన గస్తీదళాల మీద అకారణంగా కాల్పులు జరిపి పాక్ సైనికులు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు:-ఇండియాతో భుట్టోగారి శాంతియుత చర్చలపద్ధతి ఈ విధంగా ఉంది.

ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడంలో భుట్టో ఉద్దేశమేమిటి? ఆ విషయమే కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తుంది. చైనీయుల ప్రోద్బలంవల్ల భుట్టో ఇలా ప్రవర్తిస్తున్నాడని ఊహించడానికి చాలాఆధారాలు ఉన్నాయి:- తన దూతలను అమెరికా పంపించి అక్కడ ఒక రకమైన ప్రచారం చేయిస్తున్నాడు:- సోవియట్ ప్రభుత్వం దక్షిణాసియామీదా, పశ్చిమాసియామీదా కన్నువేసిందన్నాడు:- అక్కడ తన బలాన్ని పెంచుకొల్పడానికి కుట్ర పన్నుతున్నదని భుట్టో దూతలు నిక్సన్ ప్రభుత్వం చెవిని కొరుకుతున్నారు:- ఆ విధంగా నిక్సన్‌మీద ఒత్తిడితెచ్చి పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సరఫరాని మళ్ళీ పునరుద్ధరింపజేయాలని భుట్టోపన్నాగం. ఇండియావల్ల పాకిస్తాన్ భద్రతకు ప్రమాదం రాబోతున్నదని ప్రచారంచేయిస్తూ తనదేశ ప్రజలలో ఆవేశాల్ని రెచ్చగొడుతున్నారు:- ప్రస్తుతం అనేక క్లిష్టసమస్యలు భుట్టో మెడకు చుట్టుకొన్నాయి:- పాకిస్తాన్‌లోని అహ్మదీయుల సమస్యకొరకరాని కొయ్యగా పరిణమించింది. బలూచిస్తాన్‌లో ప్రజలు భారీయెత్తున తిరుగుబాటు సాగిస్తున్నారు:- వాళ్ళను అణచివేయడం భుట్టోకు వశంకావడం లేదు:- అందువల్ల దేశ ప్రజల దృష్టిని అంతరంగిక సమస్యలనుండి మళ్ళించడానికి ఇండియా అనే "బూచి"ని చూపిస్తున్నాడు. అతడి తతంగాన్నిమన ప్రభుత్వం నిర్భయంగా పరికిస్తున్నది:- కవ్వింపు చర్యలకు అవకాశం ఇవ్వకూడదని కేంద్రంభావన:- అతడుగాని తెంపరితనంతో మళ్ళీ దుస్సాహసానికి దిగితేమాత్రం గట్టి దెబ్బకొట్టి తిప్పి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ కేంద్రం చేస్తున్నదని శ్రీ జగజీవన్‌రామ్ ప్రకటించారు:- "మనం సర్వదాశాంతి రక్షణ కోసమే ప్రయత్నిస్తాము:- ఐతే మన సహనాన్ని చివరిదాకా పరీక్షించే పరిస్థితిని మాత్రం సహించబోము:- రక్షణకు కావలసిన బల సమకూర్చడం విషయంలో శ్రద్ధవహిస్తూనే శాంతి రక్షణకు ప్రయత్నిస్తున్నాము" అన్నారు.

నేటి నుండి నిర్ణీత వేళల్లో లోండా-మిరాజ్ ప్యాసింజర్

హైదరాబాద్, జూలై 24 (పి.ఐ.)

లోండా-మిరాజ్ పాసింజర్ రైళ్ళు, హుబ్లీ-మిరాజ్ పాసింజర్ రైళ్ళు రేపటి నుండి నిర్ణీత వేళకే నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు.

మధ్యప్రదేశ్‌లో ఆదివాసి మంత్రి ప్రమాణస్వీకారం

భోపాల్, జూలై 24 పి టి ఐ)

మధ్య ప్రదేశ్‌లో సహాయ మంత్రిగా నియామకమైన ఐ సర్ జిల్లా ఆదివాసి శ్రీ సూర్తి శిష్టయ్య నిన్న ఇక్కడ రాజభవన్ వద్ద ప్రమాణ స్వీకారం చేసారు.

బస్సుచార్జీల హెచ్చింపుపై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

యువజన కాంగ్రెస్ నాయకులతోకూడిన ప్రతినిధివర్గం మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి వెంగళరావును నేడిక్కడ కలసుకొని, బస్సుచార్జీల హెచ్చింపువల్ల సామాన్య మానవులు పడుతున్న బాధలను వివరించారు.

రాష్ట్రయువజన కాంగ్రెస్ పరానకార్యదర్శి శ్రీ ఇందిసేనారెడ్డి శ్రీయుతులు బి విజయపతి పి సుదర్శనరావు, కె. కోదండరామరెడ్డి, డి. డి. గౌరీశంకర్, కె. ప్రకాశరావుగౌడ్, లక్ష్మణరావు, మహమ్మద్ ఇక్బాల్ ఖాన్, ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు

తమకోర్కెల సాధనకై జాతీయవిద్యార్థి సంఘం, రాష్ట్రీయ యువజనసంఘం సంయుక్త ఆధ్వర్యాన త్వరలోనే ముఖ్యమంత్రి నివాస గృహంవరకు ఊరేగింపు తీయనున్నట్టు శ్రీ ఇందిసేనారెడ్డి చెప్పారు

వచ్చేనెల మొదటివారంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన సికిందరాబాద్‌లో విద్యార్థి యువజన సదస్సు ఏర్పాటుచేయనున్నట్టు, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సదస్సులో మాట్లాడ నున్నట్టు ఆయన చెప్పారు

ఈ సదస్సుకు విద్యార్థి నాయకుడు శ్రీ టి డి గౌరీశంకర్‌ను అహ్వానసంఘాధ్యక్షుడుగా నామినేట్ చేసారు

వర్షాలకోసం శివునికి అభిషేకం

హైదరాబాద్ జూలై 24

వర్షాలు కురవాలన్న ప్రార్థనతో దేవిశ్వరాలూకాలోని పెద్దమంగలారం గ్రామంలో ఈనెల 20వ తేదీన ఇందిరకి ఒకబిందె చొప్పున నీరు తీసుకొచ్చి శివాలయంలో శివలింగానికి అభిషేకం జరిపారు వర్షాలు కురిసేవరకు ప్రతిరోజు సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించడానికూడా నిర్ణయించారు

అనావృష్టి పరిస్థితి దృష్ట్యా పంటలు ఎండిపోతూ, వ్యవసాయ కూలీలకు పనులు లేనందున గ్రామస్తులు ఈ కార్యక్రమం ప్రారంభించారు

హిందూముస్లిమ్ ఫ్రంట్ అవార్డుల ప్రకటన

హైదరాబాదు జూలై 24

యునైటెడ్ హిందూ ముస్లిమ్ ఫ్రంట్ 1973-74 సంవత్సరానికి సమాజవికాసానికి కృషిచేసినందుకు గాను వినగొల్కొండ సర్వశ్రీ జి ఆనందరెడ్డి, [illegible] విద్యానాథరెడ్డి (ఖమ్మం) జిల్లా అధ్యక్షులు పదవి విరమణ మానవాళి సేవచేసినందుకుగాను డాక్టర్ ఐస్సీ లలితవిగ డాక్టర్ ఎస్ మల్లాన్ డాక్టర్ జి విఠలరావు, డాక్టర్ అహమ్మదుద్దీన్‌కు, సంగీతంలో ఉస్తాద్ అంజా ప్రసాద్ (ఆకాశవాణి) పద్మశ్రీ అమీన్ అహమ్మదఖాన్‌కు సాహిత్య రంగంలో శ్రీమతి శేషేంద్ర శర్మ, హసన్ షరీఫ్ అహమ్మద్‌కు కూడా యీఅవార్డులను ప్రకటించారు

పేదరైతుల సంక్షేమ పథకం మరో 12 జిల్లాల్లో అమలు

కేంద్రం ఇటీవలే నిర్ణయించినట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

సన్నకారు, పేదరైతుల సంక్షేమ పథకాలను మరో 12జిల్లాలకు విస్తరించబడేయాలని కేంద్రప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది

సన్నకారు రైతుల సంక్షేమానికి కృషి చేసే ఒకపథకాన్ని ఇప్పుడు నల్గొండ, కడప శ్రీకాకుళం జిల్లాలలో అమలు జరుగుతున్నారు పేదరైతులూ వ్యవసాయ కూలీల సంక్షేమానికి ఉద్దేశించిన మరో పథకం నల్గొండ విశాఖజిల్లాలలో అమలు జరుగుతున్నది

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు విధానసభలో సమాజాభివృద్ధిశాఖ పద్దులను ప్రతిపాదిస్తూ ఈవిషయాలు తెలియజేసారు

సన్నకారు రైతులు, పేదరైతుల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్నది.

సన్నకారు రైతుల సంక్షేమ పథకంవల్ల ఇతోధికంగా ప్రయోజనం కలిగిందని వారు పేర్కొన్నారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడడం ఈ పథకం లక్ష్యం ఈ పథకాలకు కోటిమంది పేదలకు రూపాయలవంతున పెట్టుబడి కేటాయించారు తోడుపని, పథకోపకరణ పాడి పరిశ్రమ మొదలైన కార్యక్రమాల ద్వారా పేదరైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమానికి తోడ్పడుతున్నారు.

ఈ పథకాలకు కేంద్రంనుండి కోటి రూపాయల చొప్పున కేంద్రసహాయం లభిస్తున్నది

ప్రత్యేక పోషకాహార కార్యక్రమాల అమలుకోసం మరికొన్ని కొండప్రాంతాలకు కేంద్రంనుండి అనుమతిలభించగలదని ఆశిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు ఈ పథకం కింద పుష్టికర ఆహారం వాడకాన్ని ప్రోత్సహిస్తారు ముఖ్యంగా బడిపిల్లలకూ, బాలింతలకూ పోషకాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించడం ఈ పథకం లక్ష్యం.

స్థానిక సంస్థల సిబ్బంది అకౌంట్స్ పరీక్షలకు ఫీజు చెల్లించే గడువు

హైదరాబాద్, జూలై 24

స్థానికసంస్థల ఉద్యోగులకుఅకౌంట్స్ పరీక్షలు అక్టోబరులో జరుగుతాయని, పరీక్ష ఫీజు ఆగస్టు 9 లోగా అదిమానా లేకుండా, 10 నుండి 19 వరకూ 1రూపాయి జరిమానాతో చెల్లించవచ్చునని, దరఖాస్తులు మాతం అభ్యర్థులు తమ అధికారుల ద్వారా ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయానికి ఆగస్టు 27 లోగా చేరాలనీ తర్వాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవనీ, కమిషనర్ కార్యాలయ కార్యదర్శి తెలియజేశారు

నగరంలో నేడు

సాయంత్రం 6.30 గంటలకు పెర్సీస్ హాల్‌లో సికిందరాబాద్ కంటోన్మెంటు లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం జరుగుతుంది

దివ్యజీవనసంఘం ఆధ్వర్యంలో సాపాహిక సత్సంగాన్ని శ్రీ నిర్మల్ జీ మహారాజ్ (విశ్వజ్ఞాని) సాయంత్రం 6 గంటలకు ఇంగ్లీషులోనూ మందిరం గ్రౌండ్ లో ప్రారంభిస్తారు స్వామి మనోహర్ జీ మహారాజ్ పసంగిస్తారు శ్రీఆర్. రావు అధ్యక్షత వహిస్తారు.

సిలిగురిలో ప్రేలుడు వల్ల పసిబిడ్డ మృతి

సిలిగురి జూలై 24 (పి టి ఐ)

ఇక్కడి పధాన్ నగర్ ప్రాంతంలోని ఒక ఇంటిలో నిన్న బాంబువంటిది ప్రేలడం వల్ల మూడు సంవత్సరాల బిడ్డ మృతిచెందినట్టు, మరోవ్యక్తి గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు.

ఆతరువాత, ఆఇంటిలో ఐదు చేతి బాంబులు దొరికాయి.

మిజోలతో చర్చలకు సన్నద్ధచేస్తే పరిస్థితి

లోక్‌సభలో హోంమంత్రి దీక్షిత్ ప్రకటన

న్యూఢిల్లీ జూలై 24 (పి టి ఐ)

మిజో తిరుగుబాటుదారులతో అసలు చర్చలు జరిపే వివరాన్నీ పునః పరిశీలించుకోవలసి రావచ్చని కేంద్ర హోంమంత్రి ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోక్‌సభలో చెప్పారు

చర్చలు, సంభాషణల సందర్భంలో ఎంతగా యత్నించినా తిరుగుబాటుదారుల అభిప్రాయం తెలియలేదనీ, పరిస్థితి కూడా మెరుగుపడలేదనీ వాస్తవానికి పరిస్థితి విషమించేటంగానే ఉన్నదనీ శ్రీయుతులు నిహార్ లస్కర్, తిరుగోగోయీల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించుకోవలసి రావచ్చని ఆయన అన్నారు.

వర్షాకాలంలో తిరుగుబాటుదారులు దాడులు జరిపే అవకాశం ఉన్నదనీ పత్రికా వార్తలను కొందరు సభ్యులు పక్షపాత దృష్టికి తీసుకురాగా, మిజోరామ్‌లోని భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయని హోంమంత్రి హామీఇచ్చారు.

మిజో తిరుగుబాటుదారులు అరకాన్ (బర్మా) ప్రాంతంనుండి సరిహద్దులను దాటయత్నిస్తున్నారనే దానికి సంబంధించి స్పష్టమైన సమాచారం లేదని ఆయన చెప్పారు మిజో తిరుగుబాటు నాయకులు చైనా సందర్శించినట్టు కూడా ధృవపడిన సమాచారంలేదని ఆయన చెప్పారు

1972 ఆఖరులో అనేకమంది లొంగిపోయిన అనంతరం, తిరుగుబాటుదారులకు

పంచాయత్‌రాజ్ వ్యవస్థలో మార్పులు

(ప్రత్యేక ప్రతినిధి తరఫున)

దేయడం లేదనే విమర్శను పస్తావిస్తూ ఖర్చు చేయకుండా ఉంచిన నిధులను వినియోగించడానికి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

అంతకుముందు పి డి.ఎస్. సభ్యుడు శ్రీ ఎన్. త్రినివాసులురెడ్డి చర్చలో పాల్గొంటూ, పంచాయత్‌రాజ్ సంస్థలు ఏమి చేయలేకున్న వాదనను తోసిపుచ్చారు. పంచాయత్‌రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తర్వాత గ్రామాలలో పరిపాలనా ప్రజలకు సన్నిహితంగా వచ్చినదని ఆయనఅన్నారు

పంచాయత్‌రాజ్ సంస్థలు పనేమిచేయడంలేదు కాబట్టి వాటిని రద్దుచేయాలని శ్రీమతి లక్ష్మీబాయి రిప కోరారు.

గ్రామాభివృద్ధి అధికారులకు ప్రమోషన్ సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు.

పంచాయత్‌రాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలుజరపించాలని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ బి రామశర్మ అన్నారు

పంచాయతీ సంస్థలకు పెద్దఎత్తు నిధులు మంజూరు చేయాలని శ్రీమతి సరోజినమ్మ కాం) కోరారు

పంచాయత్‌రాజ్ సంస్థలు ముఠా రాజకీయాలకు నిలయాలవాయని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎం ఓంకార్ ఆరోపించారు

పంచాయత్‌రాజ్ సంస్థలు పథకాలకు సేవచేయడంలేదు కాబట్టి వీటినిరద్దుచేయాలి లేదా పక్షపాత చేయాలని కాంగ్రెస్ సభ్యులు దుమారి ఎం కమల అన్నారు.

వెనుకబడిన తరగతులు ఇతర బలహీన వర్గాలకు ఇస్తున్న రిజర్వేషన్లను ఈ సంస్థలు అమలు జరపకపోలేదని ఆమె ఆరోపించారు

శ్రీయుతులు చికిటి పరశురామానాయుడు ఎ పి పి.డి బి.కోటయ్య(కాం) జి సూర్యనారాయణ (కాం) పి ఆనర్తనరెడ్డి(పి.ఎఫ్) శ్రీమతి రుక్మిణమ్మ (కాం) కె. నర్సయ్య కాం) నరసింహారావు (కాం) బి. శ్రీ రామమూర్తి (ఎ.పి.పి.డి) శ్రీమతి సుందరమ్మాణి(కాం) ఎన్. వెంకటరత్నం పి డి శ్రీమతి పద్మావతమ్మ కాం)అప్పల నరసింహం కె. నాగయ్య, కె. రామయ్య (కాం) తదితరులు చర్చలో పాల్గొన్నారు.

హకింపేటలో కత్తిసారా త్రాగిన ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

సికిందరాబాద్ శివారులో హకీంపేటలో కల్తీ సారా తాగినందువల్ల నేడు ముగ్గురు వ్యక్తులు మరణించారు.

ఈ ముగురిలో ఒకరు హకీంపేటకు చెందిన ఏళల్ రెడ్డిని నేడు మధ్యాహ్నం 11-30 గంటలకు గాంధీ ఆసుపత్రిలో చేర్చగా మధ్యాహ్నం ఒకటిన్నరకు మరణించాడు మిగతా ఇద్దరు తమ తమ ఇళ్ళలోనే మరణించినట్టు తెలిసినది

వీరు తాగిన సారాయిలో మిథిల్ ఆల్కహాల్ కలిసియున్నట్టు అనుమానిస్తున్నారు

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో శవపరీక్ష జరిగింది.

సత్యమ్మ నరసింహారావు కాలేజి విద్యార్థులకు తిరిగి పరీక్షలు

హైదరాబాదు, జూలై 24

ఇదివరలో నగరంలోని అలియా కాలేజి కేంద్రంలో బి.ఏ. బి ఎస్ సి. బి కాం. పార్టు I పరీక్షలకు హాజరైన శ్రీమతి సత్యమ్మ నరసింహారావు మెమోరియల్ కాలేజి విద్యార్థులకు ఆగస్టు 1, 2, 5 తేదీలలో సిటికాలేజిలో తిరిగి పరీక్షలు జరుగుతాయని ఉస్మానియా యూనివర్సిటీ పరీక్ష విభాగం అధికారి నేడు ప్రకటనలో తెలియజేశారు

ఆగస్టు 1, గురువారం-ఇంగ్లీషు రెండవ పేపరు: ఆగస్టు 2, శుక్రవారం- ద్వితీయ భాష-1వ పేపరు, ఆగస్టు 3, శనివారం- ద్వితీయ భాష, రెండవ పేపరుల పరీక్షలు జరుగుతాయి.

విశాఖ డెయిరీ 1975 ఆగస్టులో ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూలై 24

63 లక్షలతో నిర్మించబడే విశాఖడెయిరీ 1975 ఆగస్టు మొదటి తేదీనుండి అమలులోనికి వస్తుంది ఈడెయిరీ 50 వేల లీటర్ల పాలను వినియోగదారులకు సరఫరాచేస్తుంది.

పాడి పరిశ్రమ అభివృద్ధిశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ. సూర్య ప్రకాశరావు విశాఖ డెయిరీబోర్డు సభ్యులు ఈపథకానికి సంబంధించిన ఇతర అధికారులతో చర్చలు జరిపిన అనంతరం తెలిపారు.

1976 ఆగస్టులో రాజమండ్రి డెయిరీ స్థానాని రూడా పెంచుతారని రాజమండ్రి జిల్లా నుండి మిగులు పాలను రోజుకు 15 వేల లీటర్ల చొప్పున విశాఖపట్టణానికి తీసుకొని వస్తారని శ్రీకాకుళనుండికూడా విశాఖపట్టణానికి పాలను తెస్తారని పాడి పశువులు పశుగాసం అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటారని శ్రీ సూర్యప్రకాశరావు తెలియజేశారు. పాలను కలిపేయడానికి నీలు లేకుండా ప్లాస్టిక్ సంచులలో పాలను సరఫరా చేసే ప్రతిపాదన పరిశీలనలో కలదని ఆయన చెప్పారు.

న్యూబోయిగూడ ప్రభుత్వ హైస్కూలు అభివృద్ధి కమిటీ

హైదరాబాద్, జూలై 24

న్యూబోయిగూడ ప్రభుత్వ హైస్కూలు అభివృద్ధి కమిటి సభ్యులుగా క్రింది వారు ఎన్నికైనారు:.

శ్రీయుతులు సి.బి.నరిదేవ్(అధ్యక్షుడు) సి హెచ్. గోపాలకృష్ణ (ఉపాధ్యక్షుడు) ఎస్. రామమూర్తి (ప్రధానోపాధ్యాయుని హోదాలో కార్యదర్శి, పద్మనాభన్(క్షేత్రాధికారి)

శ్రీయుతులు బి. మల్లేందరావు, ఎమ్ బి కుమార్, జె.బి. మునిరత్నం, బి గోపాలరావు, ఎన్. లింగం, జి సూర్యనారాయణ శాస్త్రి, రామచంద్రన్, ఎ. నర్సింగరావు, టి.జి. వెంకటస్వామి, ఎస్ నరహరి. (ఇతర కార్యవర్గ సభ్యులు)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

డిపాజిటర్లకు శుభవార్త!

1974 జూలై 22వ తేదీ నుండి దిగువ తెల్పిన రేట్లలో మా అన్ని బ్రాంచీలు డిపాజిట్లు అంగీకరిస్తాయి.

డిపాజిట్ తరగతి	వడ్డీ రేటు
1. సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్స్	5%
2. 15 రోజుల నుండి 45 రోజులకు డిపాజిట్లకు	5%
3. 46 రోజుల నుండి 90 రోజులకు డిపాజిట్లకు	5½%
4. 91 రోజులు అంతకు పైన అయితే 6 నెలలలో డిపాజిట్లకు	5½%
5. 6 నెలలకు అంతకు పైన 9 నెలల లోపు డిపాజిట్లకు	6%
6. 9 నెలలకు అంతకు పైన 1 సంవత్సరం లోపు డిపాజిట్లకు	7%
7. ఒక సంవత్సరం అంతకు పైన 3 సంవత్సరాల లోపు డిపాజిట్లకు	8%
8. 3 సంవత్సరాల పైన అయితే 5 సంవత్సరాల వరకు మరియు కలుపుకొని	9%
9. 5 సంవత్సరాల పైన డిపాజిట్లకు	10%

మా వద్ద ఇంతకు ముందే డిపాజిట్ చేసి వున్నట్టి వారికి కూడా యీ తక్కువ రేట్ల లాభం తమ కంటాక్టు కాలం పూర్తి కానట్టి డిపాజిట్ల పైనే లభిస్తుందని తెల్పుటకు సంతోషిస్తున్నాము.

మా 821 కార్యాలయాలలో ఎక్కువైన సంపదించి నేడే మీ సేకాన్ని డిపాజిట్ చేసి ఎక్కువ వడ్డీ రేట్ల లాభాన్ని పొందండి.

పి. ఎస్. వైద్య
మేనేజింగ్ డైరెక్టర్

టెండర్లు కోరుచూ ప్రకటన

దిగువ తెల్పిన పనులకు సెంట్రల్ పి డబ్ల్యు. డి లో ఆమోదంపొంది, అర్హులైన కంటాక్టర్లు మరియు రాష్ట్ర పి డబ్ల్యు. డి ఎమ్. ఇ ఎస్, రిటైర్డ్ ప్రమోషన్ జాబితాలోవున్న వారి నుండి రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ పి అండ్ టి.) ఇంటి నెం: 8-4-847, బర్కత్‌పురా, హైదరాబాద్-500027 ఆం. ప్ వారు 30-7-74 తేదీ మధ్యాహ్నం 3.00గంటలవరకు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

పని పేరు	టెండర్లకు వుంచిన అంచనా వ్యయం	దరావతు	టెండర్ ఖరీదు (వాపసు యివ్వబడదు)	పనిపూర్తి కాలం
లోపరివెపు. బయటివెపు సర్వీసులతో సహా అదనంగా (టైపు II క్వార్టర్లు 2, టైప్ III క్వార్టర్లు 2, టైప్ IV క్వార్టర్లు 1) బాగ్లియల్ స్టాఫ్ క్వార్టర్ల నిర్మించుట.	1,02,888/-	రు. 2,558/-	రు. 10/-	అమ్మకం పన్ను 8 1/4% అ

టెండరు అదేరోజు మధ్యాహ్నం 3.30కు తెరువబడును. దరావతు పైకం రిజర్వు బ్యాంకులో గ్యారంటీ చేయబడిన ఏ షెడ్యూల్డు బ్యాంకులోనైనా డిపాజిట్ చేయుట. మరియు డిమాండ్ డ్రాఫు లేదా బాల్ రసీదు విధికి వరులో టెండరు పెంట పంపవచ్చును టెండర్ ఫారాలు యీ కార్యాలయం నుండి లేదా అసిస్టెంట్ ఇంజనీర్, సివిల్ సబ్-డివిజన్ (పి అండ్ టి) నుండి 29-7-74 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు రు: 10/- మరియు 8 1/4% అమ్మకం పన్ను చెల్లించి డిమాండ్ డ్రాఫ్ట్ సర్టిఫికెట్, జాబితా ఫూర్తి జతపరచి పంపవచ్చును.

పైన పేర్కొన్న ప్రకారం దరావతు తక్కువని యెడల టెండర్లు నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
సివిల్ డివిజన్ (పి. అండ్ టి) హైదరాబాద్-500027

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజన్: గోదావరి ఖని)

సివిల్ ఇంజనీరింగ్ శాఖ

టెండరు నోటీసు నెం: ఆర్ జి పి/ సి ఇ/ 10/74

టి పోస్ట్: "FERTRAM"

పి ఒ. గోదావరిఖని జిల్లా కరీంనగర్ (ఆ ప్ర)

తేది 9.7.1974

సి పి డబ్ల్యు, డి సరైన తరగతి రంగు గుర్తు రాష్ట్ర పి డబ్ల్యు డి ఎస్ ఎల్ రిజిస్టర్డు, భారత ప్రభుత్వ సంస్థల నుండి గోదావరి ఖనిలో వెలిలైజర్ ప్రాజెక్టులో దిగువ తెల్పిన పనికి సీలు బిడ్స్ టెండర్లు కోరబడుతున్నవి

పనుల సంఖ్య	పని పేరు	పని అంచనా విలువ రు:	టెండర్ డాక్యుమెంట్ ధరావతు	పూర్తిచేయవలసిన గడువు
(1)	రైలుకట్టకు పక్క రైలుకు రక్షణ	3 67 లక్షలు	రు: 20+ సేల్స్ టాక్స్	రు: 73 0/- 6 నెలలు

1.03. టెండరు నిర్దిత ఫారాలను పైన తెల్పిన ఖరీదు చెల్లించి: కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, వారిమండి 15.7.74 నుండి 10.8.74 వరకు అన్ని పనిరోజుల్లో ఉ: 9.30 నుండి 12.30 వరకు సాయం తం 2.00 నుండి 4.30 వరకు శనివారాలు ఉ: 9.30 నుండి 12.30 వరకు పొందవచ్చును. టెండర్ డాక్యుమెంటు 12.8.74 తేదీ మధ్యాహ్నం 15.00 గంటల వరకు తీసుకొని అర్హతలని అదేరోజు మధ్యాహ్నం 15.30కు హాజరయ్యే టెండరుదారు లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును సీలువేసిన టెండర్ డాక్యుమెంటు పోస్టుద్వారా పంపరు. మరియు మార్పులకు వీలులేదు

1.04. అభిలాషగల టెండరుదారు సదరు పనుల నిర్వహించుటకు తమకు సామర్థ్యమున్నట్లు రూడి పరచవలెను: లేని యెడల టెండరు డాక్యుమెంట్లు యివ్వబడవు

కె. పి. తివారి

కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం

ఆపరేషన్ సిటీసర్కిల్, విద్యుత్‌సౌధ, హైదరాబాద్-500049

టెండర్ నోటీస్

దిగువ తెల్పిన విధముల ప్రకారం "టెండరవాణాకు" సీలువేసిన టెండరు కోరబడుతున్నవి. టెండరు సూపరింటెండింగ్ ఇంజనీర్/ఆపరేషన్/సిటీ సర్కిల్, 6వ అంతస్తు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్-500049 లో 31.7.74 తేది మధ్యాహ్నం 2.00 గంటలవరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరయ్యే టెండరుదారు లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును సీలువేసిన టెండర్లపైన దిగువ తెల్పిన ప్రకారం తప్పనిసరిగా వ్రాయవలెను. లేనియెడల టెండర్లు పూర్తిగా నిరాకరించబడును

(1) స్పెసిఫికేషన్ నెం పి-98 డి) రీసుకొనే తేది: 31.7.74

(2) ధరావతు జతపరచిన డిమాండ్ డ్రాఫ్ట్ నెం .....తేది.....

(3) ధరావతు 2½ % కనిసం రు. 3,000/- లకు బదులు మొత్తంలువలో

క్రమ సంఖ్య	పని పేరు	స్పెసిఫికేషన్ నెం.	చేయవలసిన కనీసధరావతు
1	2	3	4
1.	షెడ్యూల్‌లో వివరించిన ప్రకారం సనత్ నగర్ సైట్ లేగుడ్స్ యార్డునుండి హుసేన్ సాగర్ పవర్ హౌస్‌కు రన్ లాక్ కోల్ రవాణా. అంచనా మొత్తం 20,000 ఎం టి ఎస్.	పి-98/డి	రు 2,000/-

అభిలాషగల టెండరుదారు టెండర్ షెడ్యూల్ పారాలను చీఫ్ ఎంజినీర్/ఎక్స్‌పెన్‌డిచర్/ఆపరేషన్/సిటీసర్కిల్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500004 నుండి పని స్పెసిఫికేషన్‌ను కాపీకి రు: 5-10 లు డిమాండ్ డ్రాఫ్టును చీఫ్ ఎంజినీర్/ఎక్స్‌పెన్‌డిచర్/ఆపరేషన్/సిటీ సర్కిల్/మింట్ కాంపౌండ్: హైదరాబాద్ వారి పేర పంపి పొందవచ్చును

టెండర్ షెడ్యూల్స్ 24.7.74 నుండి 30.7.74 సాయంత్రం 5.00 గంటల వరకు లభిస్తాయి. టెండర్ షెడ్యూల్స్ ఖరీదు ఎట్టి పరిస్థితుల్లోను వాపసు యివ్వబడదు టెండర్ షెడ్యూల్స్ లేన్నవారినుండి మాత్రమే టెండర్లు అనుమతింపబడును "టెలిగ్రామ్‌లు అనుమతించరు"

ఏ కారణంచేతనైనా ఏ టెండరయిన లేదా అన్ని టెండరు నిరాకరించుటకు దిగువ సంతకం చేసినవారు హక్కు కలిగివున్నారు

(సం) బి. సోమన్నశెట్టి

సూపరింటెండింగ్ ఇంజనీర్

ఆపరేషన్ సిటీసర్కిల్, హైదరాబాద్

ఫోన్: 35267

టెలిగ్రామ్: ఆపరేషన్ సిటి

లాభాంశను తగ్గిస్తారని

వినికిడిగా ఉండగా

యూనిట్ ట్రస్ట్

గత సంవత్సరం మోస్తరు

లాభాంశను ప్రకటిస్తోంది-

8-5%

యూనిట్లు సురక్షితము, నమ్మకమయిన పెట్టుబడి-

ప్రతి ఒకరు

కొనడానికి వీలయినవి

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

dbp 74/163

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి

పేరిణి శివతాండవమ్ కోరు

(11వ శతాబ్దపు నృత్యపద్ధతి)

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 6 నెలల కాలానికి 15.8.74 నుండి పేరిణి శివతాండవం ఉచితంగా నేర్పించేందుకు నిర్వహిస్తున్నారు భారత కళా ప్రవీణ నటరాజ రామకృష్ణ గారు శిక్షణ నిస్తారు

అర్హత:- శాస్త్రీయ పద్ధతి నృత్యంలో విజ్ఞానం కలిగిన బాలురకు మాత్రమే.

వయస్సు:- 18 మరియు 25 సంవత్సరాల మధ్య వుండవలెను.

కోర్సు పూర్తయిన తర్వాత ఇండియాలోను, విదేశాలలోను, ముఖ్య ప్రదేశాలలో నృత్య ప్రదర్శనలు చేయుటకు విద్యార్థులకు అవకాశం కల్పించబడును. కోర్సు పూర్తయిన తర్వాత స్టైపెండ్ యివ్వబడును యోగ్యులైన 4 గురు అభ్యర్థులకు వారి భోజనవసతి ఖర్చులకుగాను నెలకు ఒక్కొక్కరికి రు 200/- స్కాలర్‌షిప్‌లు యివ్వబడును

కోర్సులో అభిలాషయండి నిర్దిత నిబంధనలు పూర్తిచేయగలిగినవారు 5.8.74 తేదీ ఉదయం 10.30 కు ఏ పి సంగీత నాటక అకాడమి కళాభవన్, సైఫాబాద్ హైదరాబాద్-500004 కు స్వంత ఖర్చుల పైన ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును ఇంటర్వ్యూ సమయంలో తమ యోగ్యతకు అనుగుణమైనఆధారాలు గల డాక్యుమెంట్లు దూపించవలెను

స్పెషల్ ఆఫీసర్

మహబూబ్‌నగర్ విద్యాసమితి

ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజ్, మహబూబ్‌నగర్

కావలెను

మహబూబ్‌నగర్‌లో ఆర్ట్స్ సాయంకాల కాలం మరియు ఎమ్ వి ఎస్ జూనియర్ కాలేజ్‌కి దిగువ తెల్పిన సబ్జెక్టులలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ జూనియర్ లెక్చరర్ పదవులకు దరఖాస్తులు కోరబడుతున్నవి 1. ఇంగ్లీషు, 2 తెలుగు (పార్ట్ టైము 3 హిందీ (పార్ట్ టైమ్) 4 ఉర్దు (పార్ట్ టైమ్) 5 లెక్కలు 6 ఫిజికల్ సైన్సులు 7 బయాలాజికల్ సైన్సులు 8 కామర్స్ (పార్ట్ టైమ్) 9. పొలిటికల్ సైన్సు (10 పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్. 11 ఎకనమిక్స్

దరఖాస్తుదారు సంబంధించిన సబ్జెక్టులో ఎంగిగేడిలో 50% మార్కులతో కనీసం: రెండవ తరగతి మాస్టర్స్ డిగ్రీ కలిగివుండి కనీసం రెండు తెలుగు మీడియం లో బోధన చేయగలిగి వుండాలి

మహబూబ్‌నగర్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో బాటనీ జూలాజీలో లేబరేటరీ అసిస్టెంట్ పదవులకు కూడా దరఖాస్తులు కోరబడుతున్నవి.

యోగ్యతలు: ఎమ్ ఎస్.సి 1 లేదా 2వ తరగతి మామూలు అలవెన్సులతో ప్రభుత్వ స్కేల్స్ ప్రకారం జీతాలు యివ్వబడును

దరఖాస్తు వెంట కరస్పాండెంట్ పేరున రు: 5/- పోస్టల్ ఆర్డరు పంపవలెను.

దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది: 10-8-74

గమనిక: నియామకమునకు స్థానిక అభ్యర్థులకు ప్రాముఖ్యం గలదు.

కరస్పాండెంట్

ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజ్,

మహబూబ్‌నగర్

ఇతోధికంగా ఎరువుల సరఫరాకు షిండే హామీ

న్యూఢిల్లీ జూలై 24 పి టి ఐ.)

గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం ఎరువులు అధికంగా లభించగలవని వ్యవసాయ శాఖ సహాయమంత్రి ఎ. పి షిండే నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు

గత సంవత్సరం మొత్తం 28 లక్షల టన్నుల ఎరువులు లభించగా, ఈ సంవత్సరం 32 లక్షల టన్నుల ఎరువులను రాష్ట్రాలకు లభించేయాలనే సంకల్పం ఉన్నదని ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు

ఈ సంవత్సరం లభించే ఎరువులు నిరుటి కంటె తక్కువగా ఉంటాయనే అభిప్రాయాన్ని తొలగించడానికి ఆయన ఈ వివరణ చేశారు

వాణిజ్య ప్రయోజన లక్ష్యం మేర అహర్నిశలు పనిచేయగలిగితే దూడదానికి కాయకకులు కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు.

పితనాల ఉత్పత్తి, సరఫరా కార్యక్రమంలో కొన్ని లోపాలు ఉన్నాయని మంత్రి అంగీకరించారు సన్నకారు రైతులకు పంపిణీ సౌకర్యాలు, విత్తనాలు మొదలైనవి సంవత్సరం తిరిగే కార్యక్రమం అమలుకు ఐదవ ప్రణాళికలో 160 జిల్లాలను ఎంపిక చేస్తున్నట్లు ఆయన చెప్పారు

వ్యవసాయోత్పత్తికి సంబంధించి పరిస్థితి ఎలా ఉందని అడిగినప్పుడు కార్యక్రమం మౌలికంగా సరిఅయినదేనని అయితే విద్యుచ్ఛక్తి ఎరువుల కొరతవల్ల దానిని అమలుపరచడంలో కొన్నిచిక్కులు తలెత్తినట్లు తాయని శ్రీ షిండే చెప్పారు

వనరులు పరిమితంగా ఉన్నప్పుడు పేదలకు కృషి చేయాలని ముఖ్యమంత్రులకు, వ్యవసాయ శాఖ అధికారులకూ ప్రధాని వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

డిఫెన్స్ మెటలర్జికల్ రిసర్చ్ లేబరేటరి

పి ఒ. డి ఎమ్ ఆర్. ఎల్, హైదరాబాద్ 500258

(1) కాన్‌సెంట్రేటెడ్ హైడ్రోలిక్ ఏసిడ్ నిల్వచేయుటకు 10,000 లీటర్లు పట్టే ఒక వెర్టికల్ ఫెయర్ గాస్ టాంక్.

(2) స్టెయిన్‌లెస్ స్టీల్ బాల్ మిల్ కన్‌టెయినర్ 150 కిలోలు పట్టేది.

(3) ఆటోమాటిక్ వోల్టేజ్ స్టాబిలైజర్స్ మాక్స్ ఎంబియంట్ టెంపరేచర్ 45 సెంటిగ్రేడ్ ఇన్‌పుట్ వోల్టేజ్ రేంజులు 300వి నుండి 460వి. 3 ఫేస్ యూనిట్కు

(4) హాట్ బాక్స్ పాసెస్ ఎక్విప్‌మెంట్ మాక్స్‌కోర్ బాక్స్ సైజ్ 558 × 264 ఎమ్. ఎమ్ లకు 9-8-74 తేదీవరకు రెండు రెట్టరు సీలువేసిన టెండరు కోరుచున్నారు

అంచనా ఖరీదు (1) రు. 48,000/- (2) రు. 12,000/- (3) రు. 80,000 మరియు (4) రు. 20,000/- టెండర్ ఫారాలు ఉచితంగా పొందవచ్చును. వివరాలకు 10-7-74 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను

davp 684 (21) 74

సంస్మరణ



జననం 5-10-1890

మరణం 5-8-1973

ప్రేమ పూర్వులైన

శ్రీకొడిమేల భూమయ్య వకీలు

సిరిసిల్ల

సంస్మరణలతో

భార్య- లలితాదేవి

కుమారులు- మురళీధర్, గిరిధర్

కుమార్తెలు- విమల, లీల, వినోద, విజయ

(R-5456)

అణుశక్తి సాధనాల నిర్మాణానికి పాకిస్తాన్ యోచన

లండన్ జూలై 24 పి టి.ఐ)

ఉపఖండంలో శాంతి ప్రయోజనాలను దెబ్బతీసేటట్లు ఇండియా అణ్వస్త్ర పరీక్ష జరిపినప్పటికీ, న్యూఢిల్లీ చిత్తశుద్ధిని గురించి హామీఉంటే సంప్రతింపులు పునః ప్రారంభించే విషయాన్ని పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్తాన్ ప్రధాన మంత్రి భుట్టో అన్నారు. "ఐతే ఇండియా చిత్తశుద్ధిని నమ్మడంకష్టం" అన్నారు.

"పెనాన్షియల్ టైమ్స్" విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో తన అభిప్రాయాలను వ్యక్తంచేసారు

పాకిస్తాన్‌కూడా అణుశక్తి సాధనాల్ని తయారు చేసే విషయం పరిశీలనలోఉందని అణు విజ్ఞానంలో తానుకూడా తగినంత పురోభివృద్ధి సాధించామని భుట్టోఅన్నారు

"అణుశక్తి సాధనాలు తయారుచేయడం పాకిస్తాన్‌కు చేతకాక కాదు ఐతే ఇందులో అలోచించవలసిన లోతుపాటులు చాలా ఉన్నాయి"అని ఆయన అన్నారు

అణుశక్తి సాధనాన్ని ఎంతత్వరలో పాకిస్తాన్ వినియోగిస్తుందన్న ప్రశ్నకు సమాధానంగా ఇండియా ఈ విషయంలో తమకంటె చాలా ముందడుగు వేసిందని ఆయన అన్నారు.

అంబర్‌పేట హనుమాన్ దేవాలయ కమిటీ

హైదరాబాద్, జూలై 24

అంబర్‌పేట హనుమాన్ దేవాలయ కమిటి కార్యవర్గానికి ఈ కిందివారు ఎన్నికయ్యారు:-

అధ్యక్షుడు: శ్రీ ఎమ్. లింగమయ్య ఉపాధ్యక్షులు: శ్రీయుతులు సి. మల్లేశ్, ఎ. పాండురంగం. ప్రధాన కార్యదర్శి శ్రీ వి హన్మంతరావు, కార్యదర్శులు: శ్రీయుతులు ఆర్ బాలయ్య, ఎస్. శంకర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ వినోద్‌బాబు, కోశాధికారి శ్రీ పి జాన్సీశ్వర్ కన్వీనర్ శ్రీ సి సంతోష్‌కుమార్

వీరితోపాటు పదిమందిని సలహామండలి సభ్యులుగా, 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

పంజాగుట్ట పోచమ్మ దేవాలయ కమిటీ

హైదరాబాద్, జూలై 24

పంజాగుట్టలోని పోచమ్మ దేవాలయ కమిటికి ఈ కిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎల్ పరశురాం (సలహాదారు) ఎన్ దేవరెడ్డి (అధ్యక్షుడు) జి. మహాదేవ్ (ఉపాధ్యక్షుడు) ఎ బాగయ్య (ప్రధాన కార్యదర్శి) జి వెంకటస్వామి (సహాయ కార్యదర్శి) పి పభాకర్ (అర్థనైజింగ్ కార్యదర్శి) ఎ. పాపయ్య వైద్య (కోశాధికారి) జి శంకర్‌లాల్ (ఆడిటర్) ఎ నరసింహా యాదయ్య యాదవ కృష్ణ పేమ్. ఎస్ శ్రీనివాస్, పతి నారాయణ, దామోదరాచారియం. పాండు (కార్యనిర్వాహక మండలి సభ్యులు)

నిజామాబాద్ సమితి ఉపాధ్యాయ సంఘం

నిజామాబాద్, జూలై 24

నిజామాబాద్ సమితి ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సభ్యులుగా క్రింది వారు ఎన్నికైనారు

శ్రీయుతులు ఎమ్. వెంకటేశ్వరరెడ్డి (అధ్యక్షుడు) ఎల్. నరసింహారెడ్డి, కె. ఇంద్రసేనరెడ్డి (ఉపాధ్యక్షులు) టి వెంకటేశ్వర్లు (కార్యదర్శి) పి. పోచయ్య, పి. పురుషోత్తంరావు (సహాయ కార్యదర్శులు) ఎస్ హనుమాండ్లు (అకౌంట్ కార్యదర్శి) టి తుకారాం, రెడ్డిమల్లయ్య (ఆర్థిక కమిటీ సభ్యులు)

సంప్రదించండి 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ 'అర్ ఎమ్ పి

బలము, శక్తి, అన్నివిధముల నపుంసకత్వమును నమ్మకంగాను ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ పోస్ట్ 61401

మొదటి అంతస్తు వెంకటేశ్వరాకిన్ పక్కన, నారాయణగూడ, హైదరాబాద్-29

మీ పైరుకు కావాలి

బహార్ స్ప్రే

అనేక సూక్ష్మ పోషక పదార్థాలు గలిగినది మరియు పైరుగు దలను పెంచే హార్మోన్ కోకూడినవిరువు. పేరైన అధిక దిగుబడిని పొందేందుకు మంచి ఆహార స్థితి, పైరైనప్పుడు ముఖ్యమైన ఎరువులేకాక కావలసినవి. బహార్ స్ప్రే కూడా కావాలి. బహార్ స్ప్రేలో ప్రధానంగా పరి తూచబడిన పాళ్ళలో కలవు. పదార్థాన్ని గాస్త్రీయంగా పరి తూచడం కారణం నరిచేసే పైరు ఏపుగా పెరిగేందుకు దోహదపడుతుంది అది పోషక పదార్థాల కొరతను నరిచేసి పైరు ఏపుగా పెరిగేందుకు దోహదపడుతుంది ఇది మొక్కలంచే సులభంగా గ్రహించబడి తూమిలో గల పోషక పదార్థాలను మొక్కలు పూర్తిగా అందుకొనే శక్తిని సమకూడుతుంది. ఇది మొక్కలు పూర్తిగా అందుకొనే శక్తిని సమకూర్చుతుంది. పేశమంటలు, ఆశ్చర్యయిన్ని నాశంచే పేశాలైతులు పరిశీలించి బహార్ పరిశీలించి నమ్మకంతో వాడే ఉత్పాదన ఇది.

BAHAR SPRAY

అధిక దిగుబడి సాధనకు బహార్ అత్యుత్తమైనది



AR అగ్రో న్యూట్రిఎంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అగర్వాల్ సంస్థ యొక్క ఉత్పాదన

రిజి. ఆఫీస్: అమరావతి (ఎమ్. ఎస్.) బ్రాంచ్ ఆఫీస్: 6.3, అశోక్, (ఫెంచ్, స్ట్రీట్ బొంబాయి 400001

సరఫరాలకు సంప్రదించండి:

రేఖా కార్పొరేషన్

న్యూ లాల్‌బహాదూర్ స్టేడియం, హైదరాబాద్-1

విజయ్ మీ కోసమే!

అసాధారణమైన అభిరుచులుగల వారిని కూడ సంతృప్తి పరచగల సిగరెట్. వైల్డులోను రుచిలోను జయించింది. విజయ్ మీది. ఎల్లప్పుడూ మీదే విజయం

విజయ్

స్పెషల్ సిగరెట్లు

విజయ సాధనకై శ్రమను చేయు ఆధునిక

CMYS-124-194 TL

*సిగరెట్లను చేయబడిన ఆధునికమయిన చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసరించి)

విఎస్‌టి తయారీ

తల నొప్పా?
బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది

జలుబులు మరియు ఫ్లూ వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కీళ్ళనొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

అనాసిన్
బాధనివారిణి
ఒక్కటే జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM Geoffrey Manners & Co., Ltd.

చిత్రమైనది!

"మెరిట్"

కుట్టు మిషన్‌కు నేనింకా వాయిదాలు చెల్లిస్తూనే ఉన్నాను... అయినా నెలకు సుమారుగా రూ.35/- ఆదా చేస్తున్నాను"

ఒక్క సింగర్ వారు మాత్రమే కుట్టు మిషన్లను సులభ వాయిదాలలో సమకూరుస్తున్నారు.
మీకు అత్యంత అనువైన పథకాన్ని ఎన్నుకోండి.
మీరు మెరిట్ కుట్టు మిషనుకు వాయిదాలు చెల్లిస్తూనే, కుట్టు పనులకేమీ చెల్లించక్కర్లేదు గనుక నెలకు సుమారుగా రూ. 35/- ఆదా చేసుకోవచ్చు కూడా.
సింగర్ వారి వద్ద పేలాది మంది వాయిదాల పథకాలున్నాయి.
చివరాంకు మీకు దగ్గరలోని సింగర్ షాపునుగాని డీలర్‌నుగాని సంప్రదించండి.



ప్రపంచానికే మేము కుట్టు పనినేర్పాము. ఇది లోక విదితమే.

సింగర్

* సింగర్ కంపెనీ వారి ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-35.TEL

సింగర్ అనాధిత డీలర్లు:
(1) మెసర్స్ : జి. ఎమ్ ఫరూఖ్ అండ్ సన్స్
కోఠి సులాన్‌బజార్, ఫోన్: 48480
బాంధి. (1) సేఫ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎఫుట, గన్‌ఫౌండ్రి, ఫోన్: 87520
(2) సయీదాబాద్ తోపల హైదరాబాద్ ఫోన్. 62884.
(3) మెసర్స్ డి సోమురావు అండ్ కంపెనీ
ఎమ్ జి రోడ్: సికింద్రాబాద్. ఫోన్: 76128

(Tamsheed)

Printed by K. K. Pattabhiram B.A. for the Proprietors of The Hindu Chronicle Press 14, Sarojini Devi Road, Secunderabad Managing Editor and Publisher K. K. Nandagopal L.M.L.B. Editor Gora Sastry

1978నాటికి రాష్ట్రంలో మరి3సిమెంటుఫ్యాక్టరీలు

కౌన్సిల్‌లో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

ఆదిలాబాద్ జాంతూరు ఎర్రగుంటలో నిర్మించ సంకల్పించిన మూడు సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణం ప్రస్తుతం 1978వ సంవత్సరం వరకల్లా పూర్తి కావాలనని ఆశిస్తున్నట్టు మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు రాష్ట్రవిధాన పరిషత్‌లో నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

శ్రీ పి గజగోపాలనాయుడు అడిగిన మూల ప్రశ్నకు సమాధానమిస్తూ కడప జిల్లాలోని ఎర్రగుంటలో ఐదవ పరిశ్రమల కాలంలో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకై భారత సిమెంటు కార్పొరేషన్ నిర్ణయం తీసుకున్నదని మంత్రి చెప్పారు

ఈ ఫ్యాక్టరీని నాలుగవ పరిశ్రమలోనే పాలంబిస్తారని ఎంతోకాలంనుండి వింటూ వస్తున్నామని, ఇంతవరకుకూడా ఈ విషయంలో పురోగతి కనిపించలేదని శ్రీ వి కృష్ణమూర్తి విమర్శించారు ఈ ఫ్యాక్టరీ కారణమేమిటో అని తెలుసుకోగోరారు

ఫ్యాక్టరీ ఏర్పాటుకు గత సంవత్సరం జూలై మాసంలోనే అనుమతి పత్రాలు అందజేసారు. అయితే సంకేతణపంది కార్యక్రమాలు సాగుతున్నాయని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

శ్రీయుతులు కె లోకయ్య, డి సూర్యప్రకాశరెడ్డి, వెంకటేశ్వరు ఎ కోటయ్య ఎన్. రామకృష్ణయ్య ప్రభృతులు చేసిన అనుబంధ ప్రశ్నల పరంపరకు సమాధానం చెబుతూ, ఈమూడు ఫ్యాక్టరీలు సంవత్సరానికి నాలుగులక్షల టన్నుల మేరకు సిమెంటు ఉత్పత్తి చేస్తాయని ఒక్కొక్క ఫ్యాక్టరీలో 500 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీ నాయుడు వివరించారు

సోమవంశ క్షత్రియ నవయువక సంఘ కార్యవర్గం

హైదరాబాద్ జూలై 24

శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ నవయువక సంఘం సభ్యులు ఇటీవల సమావేశమై ఈ కింది వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ వసంతరావుహండేకర్ ఉపాధ్యక్షుడు: శ్రీ రామస్వామి పాపర్, కార్యదర్శి: శ్రీ నెహూ సంయుక్త కార్యదర్శి: శ్రీ విశ్వనాథ్ మహేందర్ కోశాధికారి: శ్రీ జి రామచందర్.

వచ్చేనెలలో ఎల్లారెడ్డికి సంచార గ్రంథాలయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, జూలై 24

ఎల్లారెడ్డిలో సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మంజూరీ ఇచ్చినట్టు నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి ఎల్ గంగారాం పత్రికల వారితో చెప్పారు

వచ్చే నెలలో దీనికి ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన అన్నారు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఎల్లారెడ్డి శాఖ వారు దీనిని నిర్వహిస్తారు.

శుక్రవారం 26-7-1974 ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిసుధావళి 6-45 పొలం పనులు 6-55 భాష్యగోష్ఠి 7-15 గాంధీ మార్గము 7.25 చిత్రసీమ 7-40 పాంతియ వారలు 7-45 సంగీతసుధ 8.20 వాసా పద్మనాభం వీణ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ: 11.45 ఉచ్చతర ప్రాథమికపాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-05 సంగీతసుధ శూలమంగళంసిస్టర్స్ 12-20 హిందీ పాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాసా పద్మనాభం వీణ 1-25 పాడి పంట 1.30 తరుణీమండలి శ్రీల కార్యక్రమము 1.59 వాతావరణ సూచన, 2-10 ఉన్నత పాఠశాలలకు 9వ తరగతికి ఆంగ్లములో పాఠాలు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: 5-30 వైస్ ఐహ్మజ్యం: వేణువు 6.06 పాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు (ఉరూ) 6-25 స్థానిక పత్రికలు 6-30 మందారమాల 6-50 భరతనాట్యం 6.55 మాటామంతి 7-15 రామస్వామి రేడియో గోష్ఠి (విజయవాడ నుండి రిలే 7-40 పెద్ద సమాచారం 7-45 చిత్రసీమ 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 విరామ సంగీతం 8-15 చిత్రగీతావళిని 8.30 లలిత సంగీతం 8-45 పద్మరూపకం 9.15 లయ విన్యాసం 9.30 సంగీత కచేరి (మద్రాస్ వలె) 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ: 6-30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఉత్సవం అలా తేలేనా యువవాణి 7-05 కర్ణాటక సంగీతం: కళ: వీణ 7-20 నవ్వుల పువ్వులు 7-30 చిత్రసీమ 7.50 రేడియో కళాశాల 8-10 సుగం సంగీత్ 8.25 పిల్లిగానే 8-00 కె. ఎల్. సూద్: ఇల తరంగ్ 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 1-45 వాద్య సంగీత 2-00 రాగవైవిధ్య 2.20 పిల్లిగానే 2-30 మజిన్ 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: యువవాణి 5-30 కర్ణాటక సంగీత్ ఉప శోభ 5-45 ఉరూ కార్యక్రమం 6.10 పాశ్చాత్య సంగీతం 6.40 చైతన్య స్రవంతి 7 (లలిత సంగీతం) కె ఉర్మిళా దేసియల్ 7-20 కల్పవల్లి 8.05 మరాఠీ కార్యక్రమము 8-25 పార్లమెంటులో నేడు 9.00 కె ఎల్ సూద్: జలతరంగ్ 9-30 నరంగి (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

28న మిర్యాలగూడలో "స్పందన సాహితీ" ప్రారంభోత్సవం

మిర్యాలగూడ, జూలై 24

నూతనంగా ఇక్కడ ఏర్పాటైన "స్పందన సాహితీ" సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం ఈనెల 28న ఉదయం 9గంటలకు ఇక్కడి శ్రీనివాస్ థియేటర్ ప్యాలెస్‌లో జరుగుతుంది

శ్రీయుతులు టి.కె. రేమ, కె వాసు, పి సుదర్శన్ చెన్నూరి నాగరాజు ఈ సంస్థ ప్రముఖ నిర్వాహకులు.

స్పందన సాహితీ ప్రారంభోత్సవం సుందరంగా "పాతకథలాలు-కొత్త పాళీలు" "సత్యం శివం సుందరం" "ముళ్ల గులాబీ" అనే పుస్తకాల ఆవిష్కరణోత్సవం కూడా జరుగుతుంది

ప్రముఖ రచయితలు డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ (ఆంధ్రజ్యోతి) శ్రీ వి వెంకటరావయ్య (ఆకాశవాణి) శ్రీ ఖుదా గంజల్ శ్రీ శాంతకుమార్ శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా విచ్చేస్తున్నారు.

తక్షణమే సైప్రస్‌లో పోరాటం విరమణ'

అన్నిపక్షాలకూ మరోసారి విజ్ఞప్తిచేస్తూ భద్రతా మండలి తీర్మానం

ఐక్యరాజ్యసమితి జూలై 24 (రాయిటర్)

సైప్రస్‌లో పోరాటం విరమించాలని గత శనివారంనాడు చేసిన తీర్మానాన్ని వెంటనే అమలు పరచాలని భద్రతామండలి సభ్యులు ఏకగ్రీవంగా కోరింది

సైప్రస్‌లోని గ్రీక్ రాయబార కార్యాలయంపై అగ్నిగోళాలవర్షం కురిపించడంతో సహా అనేకరకాల పోరాట విరమణ ఉల్లంఘిస్తున్నదనే గ్రీస్ ఫిర్యాదుపై నిన్న జరిగిన అత్యవసర సమావేశంలో భద్రతామండలి పై విధంగా కోరింది

సైప్రస్ నుండి వస్తున్న సమాచారాన్ని బట్టి తీవ్రమైన ఆందోళన కలుగుతున్నదని భద్రతామండలి ఆ తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు మాట్లాడుతూ వాలెమ్ చెప్పారు

సైప్రస్ పోరాటంలోని అన్ని పక్షాలూ వెంటనే కాల్పులనిలిపివేసి, భద్రతామండలి తీర్మానాన్ని అమలు పరచాలని నిన్నటి తీర్మానంలో విజ్ఞప్తి చేసారు

జెనీవా సమావేశం వాయిదా

లండన్. సైప్రస్ సమస్యపై పరిశీలన రేపు జెనీవాలో జరగవలసిఉన్న మూడు రాష్ట్రాల సమావేశాన్ని, గ్రీక్‌లోని పరిణామాల దృష్ట్యా వాయిదా వేసారు

జెనీవా చర్చలకు గ్రీక్ అధికారులను పంపే అవకాశం లేదని ఏథెన్స్ తెలిపినట్టు ఐక్యరాజ్యసమితి అధికారి చెప్పారు

స్వల్పవ్యవధిలోనే జెనీవా చర్చలకు హాజరయ్యేందుకు తమ అధికారులు సిద్ధంగా ఉన్నట్టు టర్కీ తెలిపింది

16 వేల రూపాయల విదేశీ వస్త్రాలు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

పిలిఖాన పాంతంలోని రెండురవాణా కంపెనీల నుండి దొంగచాటుగా మన దేశానికి తెరవేసిన 16 వేల రూపాయల జపానీస్ వస్త్రాలను కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజు అధికారులు పట్టుకున్నారు

ధరల పెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణం

సికిందరాబాద్ సభలో పలువురి విమర్శ

సికిందరాబాద్, జూలై 24

ధరల పెరుగుదల, బస్సు చార్జీల హెచ్చింపు తదితర సమస్యలపై పభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ ఇక్కడి ఒక సభలో శ్రీయుతులు రజబలి, సి వి. కె రావు ప్రభృతులు ప్రసంగించారు

అంజలిటాకీస్ వద్ద మొన్న జరిగిన ఆ సభకు శ్రీ నరాల రామదవరావు అధ్యక్షత వహించారు

నాలుగు పంచవర్ష ప్రణాళికల ఉనంతరం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టలేకపోవడమే కాక, అసలు బ్లాక్‌మార్కెట్ దారులనూ, వ్యాపారులనూ అరికట్టలేకపోతోందని శ్రీ నరాలరావు విమర్శించారు ఎక్కడ చూసినా అవినీతి ప్రబలిపోయిందని కూడా ఆయన అన్నారు

స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలైనా ప్రజలకు తిండి, బట్ట, నివాస నీడ కల్పించలేని ప్రభుత్వం ఇక ఉండి ప్రయోజనమేమిటని విధానసభ మాజీ సభ్యురాలైన శ్రీమతి పి సీతాకుమారి విమర్శించారు

ముందు జరిగిన రీతిలో పోచంపాడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేసే, రాష్ట్రంలో ఆహార సమస్యే ఉండదని అయితే ఈ ప్రభుత్వం ఆ విధంగా సంకల్పించలేదనీ విధానసభ సభ్యుడు శ్రీ రజబలి (సి పి ఐ) అన్నారు పూర్వసంస్కరణల చట్టాన్నికూడా అమలు పరచలేదని ఆయన విమర్శించారు

అవినీతి, అక్రమ పక్షపాతాలను రూపు మాపకపోవడంలోని ప్రభుత్వ వైఖరిని శ్రీ సి వి కె రావు నిశితంగా ఖండించారు ప్రజల ప్రాథమిక హక్కులను నానాటికి హరించివేస్తున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వం 'పాసిస్ట్ ప్రభుత్వం'గా తయారైనదనీ ఆయన అన్నారు సామాన్య ప్రజలను దోపిడీచేస్తున్న పెట్టుబడిదారులు, రాజుల కనుసన్నలలో మెలిగే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు

నిజమైన సోషలిజం రావాలంటే, విప్లవం రాక తప్పదని ఆయన చెప్పారు

ప్రభుత్వం ఎన్ని త్యాగాలు చేసినా, పేదలకు ప్రభుత్వ భూములు పంచలేదని విధానసభ సభ్యుడు శ్రీ పి సన్యాసిరావు (సి పి ఐ) విమర్శించారు

జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయనీ, అవినీతి తీవ్రమైనదనీ, దారిద్ర్యాన్ని తొలగించే బదులు సంపన్నులను మరింత సంపన్నులుగా చేస్తున్నారనీ శ్రీ జి. యం. అంజయ్య విమర్శించారు

విప్లవ పద్ధతులను అనుసరించడం ద్వారానూ తమే ప్రజలకోసం, దారిద్ర్యం తొలగిపోగలవని విప్లవకవి శ్రీ నిఖిలేశ్వర్ అన్నారు

నెల్లూరు జిల్లాలో తెల్ల సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24

నెల్లూరు జిల్లాలో తెల్ల సిమెంటు ఉత్పత్తికి ఒక ఫ్యాక్టరీ నెలకొల్పనున్నట్టు శ్రీ ఎస్ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి వెంగళరావునిన్న విధాన సభలో చెప్పారు

ఆ సంస్థలు ఉత్పత్తికి వలసిన ముడి పదార్థం ఆ జిల్లాలోని పులికోట సరస్సు పాంతంలో పుష్కలంగా లభిస్తుందికాబట్టి ఆ ఫ్యాక్టరీ ఏర్పాటునేయతలచినట్టు ఆయన చెప్పారు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో లైసెన్సు జారీ చేయగలదని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు

పులికోట సరస్సు పాంతంలో లభించే ఈ పదార్థాన్ని సున్నపురాయిని భారీయెత్తున దిగుమతి సరఫరా చేస్తున్నారని అక్కడి ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనీ అంతకుముందు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి అన్నారు.

కోనార్‌కు ప్రముఖ నాయకుల జోహార్లు

న్యూఢిల్లీ, జూలై 24 పి టి ఐ

మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు హరికృష్ణ కోనార్ మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సి పి ఐ ప్రధాన కార్యదర్శి డాంగే రాజేశ్వరరావు పంపిన సందేశం ప్రసారం

"శ్రామికవర్గ ఉద్యమంలో నిరాడంబరుడుగా కృషి చేసిన యోధుడు" గనీ "నమ్మిన ఆదర్శానికి స్వస్థలం దాటిపోసిన" వ్యక్తి అనీ కోనార్‌కు ఆయన జోహార్లు అర్పించారు

భారతదేశ స్వాతంత్ర్య సాధనకు "సమలేని త్యాగాలు" చేసిన "విప్లవకారుడు"గనీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రాయ్ నిన్న కలకత్తాలో మాట్లాడుతూ కోనార్‌కు జోహార్లు అర్పించారు

"దేశస్వాతంత్ర్యం మానవజాతివిముక్తి అనే మహోన్నతఆశయాల సాధనార్థం ఎలాంటి యావజ్జీవితాన్ని అంకితంచేసిన జాతీయ కోల్పోయా"మని శ్రీ జ్యోతిబాసు సంతాపం ప్రకటించారు.

ఇదో, ఇక్కడ ఒక క్రొత్త రకమైనది!



PUJA+ PUJA+ అజక్స్
యస్‌ఐసి సీట్లు తగలనివ్వని కాగితము
— అద్దంవంటి సునుపుదనానికి
కార్బొరన్‌డమ్ యూనివర్సల్ లిమిటెడ్
మద్రాసు • కలకత్తా • బొంబాయి • న్యూ ఢిల్లీ
SISTA'S-CU-2174 TE

గరిష్ఠ ధర రు. 2-50కి 20 రు. 1-25కి 10 ఐ.టి.సి. లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఆయారి
స్థానిక పన్నుల ననుసరించి



మీ బిడ్డ చదివిని కొండి, ఆశాదడువుకు, ఇతర వృత్తికి భద్రమైన భవిష్యత్తు, ప్రేమాస్పదమైన మీ సంరక్షణ అవసరమౌతుంది మీ వల్లయ్యేది సుందిని అతనికియ్యండి. అలహాబాద్ బ్యాంక్‌లో సేవింగ్స్ అకౌంట్ ప్రారంభించండి. పొదుపు పద్ధతి రేట్లతో డబ్బు ఎలా త్వరితంగా వృద్ధి అవుతుందో చూడండి మీ బిడ్డ మరియు మీ పొదుపు బాగా కలిసి పెరుగుతాయి.

మీకు దగ్గరలో ఉన్న బ్రాంచికి వెళ్ళి, బ్యాంక్ సమగ్ర పొదుపు పథకాలను గురించి దర్శించండి.

అలహాబాద్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: 14, ఇండియా ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా-1

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును నరాల బలహీనతకు పెంచే పథ్యాత్ గాంధిన డాక్టర్ బ్రాజ్ [illegible] ను సంప్రదించి కోల్పోయిన ఆరోగ్యాన్ని పొందండి [illegible] వేసుల వివరాలతో 12 గంటల సమయం బాలురు వేళలు ఉ 11-00 నుండి రా 9-30

రాజా డిస్పెన్సరీ
సికింద్రాబాద్ తాలుగూడ పభాత్‌టాకీస్ పక్కన
హైదరాబాద్-27 ఫోన్ [illegible]